# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

రిజి. నెం. ... 19
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 38
19-9-1986
శుక్రవారం
14 పేజీలు రూపాయి


# నెల్లూరులో నీటి కరువు భయంకరం— ప్రజల అగచాట్లు హృదయవిదారకం!

నాటికమూడు ఏళ్ళ క్రితం నాళ్ళ ఇంత అన్నం పెట్టమ్మా అని అడగడం లేదు. గొంతెండి పోతూంది ఇన్ని నీళ్ళు పొయ్యి తల్లీ అని ఆర్తనాదం చేస్తున్నారు. ఇండ్లోని గృహిణులు పండింతంతా వాటి కొళ్ళలో ప్రమ్మరించడా ఇంకా ప్రాణం దిగవిడిచి దీనంగా, దిగంబరంగా తయారైంది. ఎటుచూసినా జనుల వేటంతప్ప. తడన్నది కన్పించటం లేదు. బావులు నీళ్ళులేక బావురుమంటున్నాయి. ఎంత తోడినా బురదతేగాని బక్కెటనీళ్లు ఊరటంలేదు మునిసిపల్

## పౌరులు వలసపోక తప్పదా?

నికి సిద్ధపడుతున్నారేతప్ప, గ్రామ దుర్భిక్ష్యవ్రతం మావల్లకాదంటున్నారు.

నెల్లూరులో ఇంతటి దయనీయమైన పరిస్థితులు ఎప్పుడూలేవు; ఇంత నీటి కటకట నందెబ్బతల ఎప్పుడూ అనుభవించిన సాక్ష్యాలంలేదు.

మున్నూటఅరవైరోజులూ లేపకుండా మంచినీళ్లు ప్రసాదించే పెన్నమ్మతల్లి.

కొళాయిలు పట్టిపోయాయి. రోజంతా దాని క్రింద బిందె పెట్టినా నిండటంలేద; బొట్టుబొట్టుగాతప్ప కొళాయిల్లో ధారచూసి ఎన్నాళ్ళయిపోయిందో!

మరీ మూడురోజుల నుంచి నెల్లూరీయులు నీటికి ముఖంవాచిపోయారు. ఒక్క హరనాథపురం, రామలింగాపురం ప్రాం

—కొరవ 7 వ పేజీలో



ఫిల్టర్‌పాయింటే ప్రాణదాతలు; సైకిళ్ళు వాటర్ ట్యాంకర్లయినాయి!


భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్



గోదావరి పొంగింది, ఏదారి తెలియక ఏ దిక్కూ తోచక ఎన్నో కుటుంబాలు తల్లడిల్లి పోతున్నాయి. ఎందరో మన ఆంధ్ర సోదరులు అల్లాడిపోతున్నారు. ఎందరో తల్లులు కన్నీటి వరద పాలయ్యారు. ఎందరి హృదయాలనో కలచి వేసిన ఈ దుస్సంఘటన - ఒక పీడకల - ఆ నిరాశ్రయుల పునరావాసానికి ఉపయోగపడాలని **25,000/-** (ఇరవై ఐదు వేల రూపాయలు) ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా గోదావరి వరద బాధితులకు అందజేస్తున్నాను.

మీ

ఎస్. గోపాల్ రెడ్డి

త్వరలో... **మన్నెంలో మొనగాడు**

ఎ. గోపాల్ రెడ్డి ... కోడిరామకృష్ణ


నెల్లూరు కళ్యాణి (ఎ.సి.) లో
మన "గోపాల్ రెడ్డి" చిత్రం! మన కందరికీ నచ్చే చిత్రం !!
సెప్టెంబర్
25
విడుదల!
భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్
మన్నెంలో
మొనగాడు
S.గోపాల్ రెడ్డి B.Sc (AG)
కోడి రామకృష్ణ
రిలీజ్: కళ్యాణీ ఫిలింస్ (నెల్లూరు)

# పెండ్లిండ్లు

(1వ పేజీ తరువాయి)

### బ్రహ్మారెడ్డి కుమార్తె

కృష్ణనగర్ (వావిలేటిపాడు కండ్రిగ) వాసి శ్రీ కాటంరెడ్డి శేషురెడ్డి కుమారుడు, బి. టెక్. పట్టభద్రుడు, ఉద్యోగంవేటకు స్వస్తిచెప్పి, పారిశ్రామికుడుగా స్వతంత్ర జీవనానికి ప్రయత్నిస్తున్న ఆత్మవిశ్వాసంగల బుద్ధిమంతుడైన యువకుడు గోపాలకృష్ణారెడ్డి వరుడు.

నెల్లూరువాసి, హృదయశరీమళంగల మంచిమనిషి, స్వయంకృషితో నమున్నత స్థితికి వచ్చిన అదృష్టజాతకుడు, సంపన్నుడైనా సామాన్యుడుగా మెలిగే సంస్కారశీలి శ్రీ ఊటుకూరు బ్రహ్మారెడ్డి కుమార్తె కల్పన కళ్యాణం 12 తేది నెల్లూరు టి. టి. డి. లో జరిగింది.

### సునీల్-శర్వాణి

...బుడు అధికారంలో వున్న పుడు మిడిసిపోయి, తన పుత్రు సక్కజాతుంగా ...కుంటా ... ఒకటిగానే ఉంటే యల్లాప్రగడ పాళెంవాసి శ్రీ మేకా గోపాలరెడ్డి కుమారుడు, అంటే శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి బావమరది సునీల్; నార్తుమోపూరు, శ్రీ తిక్కవరపు శేషురెడ్డి గారి కుమార్తె శర్వాణి వివాహం 14 తేది రంగనాయకులపేట 'కిరణ్' థియేటరులో జరిగింది.

### ఇంజనీరు వివాహం

కేంద్ర ప్రభుత్వ ఫీల్డు పబ్లిసిటీ ఆఫీసరు ఎం. వి. ఎస్. ప్రసాద్ తమ్ముడు, షిప్పింగ్ కార్పొరేషన్‌లో మెరైన్ ఇంజనీరు, బుజ్జి అనే నరసింహారావు; తిరుపతి, స్వర్గీయ పవని సుబ్రహ్మణ్యంగారి కుమార్తె పద్మలత వివాహం 14 తేది కావలి కన్యకాపరమేశ్వరి కళ్యాణమండపంలో జరిగింది.

### హైస్కూల్ టీచరు కుమార్తె

కామిరెడ్డిపాడు హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ మల్లు రామిరెడ్డి కుమార్తె కరుణశ్రీ, బి. కాం., కావలి తాలూకా సోమేశ్వరపురం వాసి శ్రీ ఒరటిపల్లి రమణారెడ్డి కుమారుడు, బి. టెక్. లో యూనివర్సిటీ ఫస్ట్ వచ్చిన వెంకటసుబ్బారెడ్డి పరిణయం 14 తేది నెల్లూరు అనితా థియేటర్‌లో జరిగింది.

### సూళ్ళూరుపేట పెండ్లి

మండల తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ అలవల వెంకటేశ్వర్లు గుప్త అభిమాన పుత్రుడు సూరిబాబు (ఎం. కాం.); తిరుపతి, శ్రీ శేషూరి సత్యనారాయణశెట్టి కుమార్తె వేదశ్రీ (బి. ఎస్‌సి.) వివాహం 15 తేది తిరువూరులో జరిగింది.

### పోస్టల్ పెండ్లి

బాలాజీనగర్‌వాసి, పోస్టల్ ఉద్యోగి వెంకటస్వామి; తిరణంపాళెం, శ్రీ బంగారయ్య కుమార్తె సింధూరి! జయమేరీ వివాహం 8 తేది సుబేదార్‌పేట చర్చిలో జరిగింది.

"....పురుషుడు తన తండ్రిని, తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును. వారు ఏక శరీరమైయుందురు" అని బైబిల్ సూక్తిని ఉల్లేఖిస్తున్నారు కరుడు వెంకటస్వామి, జయమ్మ. భార్యాభర్తలు ఏకశరీరులైతే జయమ్మరు, వల్లి దంపతులను కరిమిచేయకండి!

## నెల్లూరు ముచ్చట్లు

(7వ పేజీ తరువాయి)

పశు. టి. రామారావు, వగంమంది మంత్రులువెళ్ళి పరామర్శించివచ్చారట.

### 27 కోట్లతో పథకమా?

నెల్లూరు టవున్ నీటి సరఫరాకు కండలేరు రిజర్వాయరునుండి 27 కోట్ల రూపాయల అంచనాతో ఒక పథకం తయారవుతున్నట్లు ఒక అధికారి చెప్పారు ఇది నిజమైతే తుగ్లక్ చేష్ట అనడం తప్పా?

కండలేరు రిజర్వాయరుకే ఈనాటికీ గతిలేదు; అక్కడనుండి నెల్లూరుకు నీరు తేవడమేమిటి? ఇది ఆచరణ సాధ్యమా? చెప్పగలరా?

## పీపా నీళ్లు రూ. 15 లు!

నెల్లూరులో పీపానీళ్లు పదిహేను రూపాయల వంతున విక్రయింపబడుతున్నాయి. చాలమంది ట్రాక్టర్లలో రిక్షాలలో మూడువారం నుండి ఎంతో వ్యయప్రయాసలతో నీళ్ళు తెప్పించుకుంటున్నారు. వింటెగు నీళ్ళు రకరకాల ధరలకు అమ్మబడుతున్నాయట.

సింహపురి చరిత్రలో పారుటు నీళ్ళు కొని గుక్కతడుపుకోవలసిన దౌర్భాగ్యస్థితి మున్నెన్నడూలేదు!

27 కోట్లతో కండలేరునుండి నీరుతెచ్చే బదులు, ఆడబ్బును సోమశిలమీద ఖర్చుపెడితే ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయి, ఏట్లోని మంచినీటి బావులలో ఎప్పుడూ పుష్కలంగా నీరుండి, టవున్‌కు కొరత నేటి లేకుండాపోదా?

### ఇక్కడ బెదరింపులు అక్కడ కన్నీళ్లు

తమ పనులు నెరవేర్చుకోడానికి ఆడవాళ్ళకు కంటతడిపెట్టడం అనాదికాలం తెలిసిన ఆయుధమా, లేక సమ్మోహనాస్త్రమా అనిపిస్తుంది.

కావలిలో అధికారపార్టీ అండజూచుకొని, కొందరు స్థానికనాయకుల అభిమానాన్ని పురస్కరించుకొని ఒక పార్టీ మహిళా పెత్తనం చెలాయిస్తుండడం పాఠకులకు తెలుసు. ఆమె కార్యకలాపాలను గూర్చి వారపత్రికల్లో జమీందారులు, దినపత్రికలలో 'ఉదయం' మాత్రం నిర్భయంగా, నిర్మొగమోటంగా వ్రాశాయి. తర్వవసానంగా ఆమె నీ అంతు తేలుస్తానని జమీందారైతు విలేఖరి ఇంటికిపోయి బెదిరించింది. తాటాకు చప్పుళ్ళకు బెదిరే కుందేలుకాబట్టి జమీందారైతు విలేఖరిని తానావిధంగా అనలేదని తప్పుకున్నది. కాని హైదరాబాదులో 'ఉదయం' ఛీఫ్ ఎడిటర్ శ్రీ దాసరి నారాయణరావు దగ్గరకుపోయి కంటతడి పెట్టుకునేసరికి, ఆయన దయార్ద్రహృదయం కరిగిపోయి, ఆ పత్రిక కావలి విలేఖరిపై విరుచుకుపడిందట; అతన్ని తొలగించివేశారట.

ఆ విలేఖరి ఎవరో మాకు తెలియదు; మాకు తెలిసిందల్లా ఆమె కార్యకలాపాలకు సంబంధించి యదార్థాలను నిర్భయంగా వ్రాయగలిగాడన్నదొక్కటే మాకు తెలుసు. ఒక విలేఖరిని నియమించడం తొలగించడం ఆ పత్రిక అంతరంగిక వ్యవహారం. అందులో జోక్యం పెట్టుకోడానికిగాని, అడగడానికిగాని ఎవ్వరికీ హక్కులేదు. కాని ఇటువంటి వాటివల్ల ఏ విలేఖరి మాత్రం ఆత్మవిశ్వాసంతో ఎట్లా పనిచేయగలుగుతారు? ఇప్పుడామె తక్కిన విలేఖరులనుకూడా బెదరిస్తున్నదంటారు. ఆమె ఒకవిలేఖరిని తొలగింపజేయగలిగినపుడు, తమ గతి ఇంతేగదా అనే భీతి తక్కిన విలేఖరులకుండదా? అటువంటప్పుడు వారు స్వేచ్ఛగా స్వతంత్రంగా తమ బాధ్యతలు నిర్వర్తించగలుగుతారా?

నారాయణరావుగారికి మేము చెప్పదగినవారంకాదు. కాని ఈ విషయంలో కావలిలో 'ఉదయం' చిన్నదైంది ఆమె పెద్దదైంది అనే వాస్తవాన్ని ఆయన దృష్టికి తేదలచాము.


### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకు (9872) | 1800-00 |
| ఐ. ఆర్ 20 | 1700-00 |
| మ జ . . | 1600-0- |


National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చిలైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

## హింస సెక్స్‌ల మైలతగలని స్వచ్ఛమైన చిత్రం

# శ్రావణ మేఘాలు

పెళ్లైన కొత్తలోనే భర్తను అనుమానించి, అవమానించి తన జీవితాన్ని విషతుల్యం చేసుకున్న ఓ అతివ కథ హీనగాథ ప్రధాన ఇతివృత్తంగా వెలువడిన చిత్రం క్రాంతికుమార్ దర్శకత్వంలో వెలువడిన 'శ్రావణమేఘాలు' విచక్షణారహితమైన ఆవేశం బ్రతుకును ఎలా హెచ్చుతగ్గుచేస్తుందో ఓ పెద్దరప్ప చేష్ట సంయమనం కోల్పోయి పెద్దర్థాలు పెనవేసి మాటామాట పర్యవసానం జీవితంలో ఎంత చిచ్చు రగిలిస్తుందో హెచ్చరించి, అకారణంగా భర్తల్ని బాధపెట్టే స్త్రీలకు ఈ చిత్ర కథాంశం కనువిప్పుగా రూపొందించారు దర్శకుడు. కొందరి అమరాగాలు కురవని "శ్రావణమేఘాలు" గా ఫలించని కాంతి ప్రేమను అభివర్ణించి,

ఆ పేరును చిత్రానికి పెట్టి, క్రొత్తప్రయోగం చేశారు క్రాంతికుమార్.

రాఘవలాంటి తనని ప్రేమించే డాక్టరు, తన కర్తవ్య నిర్వహణలో పరిచయమైన ఓ స్త్రీని పెళ్ళాడబోతున్నాడని అపోహపడిన భార్య కాంతి, తన మనస్తత్వంతో అతణ్ణి చిత్రవధ చేస్తుంది. లేనిపోనివి ఊహించుకుని విడాకులిస్తుంది. ఆ తర్వాత రాఘవ, లలిత అనే నృత్య కళాకారిణిని వివాహంచేసుకొని అమెరికా వెళతాడు. తిరిగి స్వదేశానికొచ్చిన ఆ జంట, నాలుగురోజులు విశాఖలో గడపాలని అక్కడకు వెళతారు. అక్కడ వున్నట్టుండి లలితకు, కాంతితో పరిచయమవుతుంది. కాంతిని, తమ దాంపత్య ఫలంగా పుట్టిన ఆమె బాబును చూడడంతో రాఘవ చలించి, ఆమెకేదైనా న్యాయం చేయాలనిపిస్తుందని లలితను అడుగుతాడు. రాఘవ మొదటిభార్య కాంతి అని తెలియక, లలిత ఆమెతో తన బాధను ఏకరువుపెట్టడంతో, తమ జీవితాలకు పరిష్కారంగా బాబును రాఘవకు వదలి ఈ లోకంనుంచి వెళ్ళిపోతుంది కాంతి. ఇదీ చిత్రకథ.

చక్కని కుటుంబ కథాచిత్రాలు కరువైన ఈ రోజుల్లో, మూరుగాతం సెక్స్, హింసలకు తావివ్వకుండా, పరిశుభ్రంగా చిత్రాన్నందించిన ఘనత క్రాంతిగారిది. అయితే నిడివి ఎక్కువైన చిత్రం, సాగదీసినట్లనిపించి కొంత ప్రేక్షకుడికి అసంతృప్తి రగిలిస్తుంది 'ఫ్లాష్‌బ్యాక్'లు ఎక్కువై మరింత విసుగన్పిస్తుంది సన్నివేశాలన్ని తగ్గించి, చిత్రాన్ని కుదించివుంటే ఈ సినిమా ఘనవిజయాన్ని సాధించివుండేది.

లలిత, కాంతిలకు పరిచయం ఏర్పడడం, అది స్నేహంగా మారడం లాంటి సన్నివేశాలు కృతకంగా వున్నాయి. పరిచయమయిన మరుక్షణమే లలిత, కాంతిని అక్కా అనిపిలవడం ఎబ్బెట్టుగా కన్పిస్తుంది. నాల్గురోజులు వాతావరణం మార్పుకోసమని విశాఖ వచ్చిన లలితా రాఘవులు సంవత్సరాలు వుండిపోవడమేమిటో అర్థంకాదు. కేవలం కథను నడపడంకోసం చేసినవిర్పాటు సినిమాకు లోపంగా పరిణమించింది.

కాంతి తన జీవితకథను 'శ్రావణమేఘాలు'గా సీరియల్‌రాసి ఆంధ్రజ్యోతి స్థాయిని పెంచి తాను ఎంతో ఎత్తుకు ఎదగటం. ఆమెను ఆ వారపత్రిక సబ్ ఎడిటర్ ఇంటర్వ్యూ చేయడంలాంటి సంఘటనల్లోని వైవిధ్యం సినిమాకు మంచి ఊపు నిచ్చింది. అయితే ఎంతో సంచలనం సృష్టించిన సీరియల్ అయినా, ఆ పత్రికకోసం పోషులో జనం విరగబడటం, కొట్టుకోవడం, బ్లాకు అమ్మకోవాలని మాట్లాడ్డం అవాస్తవికతకు ఊపిరిపోసిన సన్నివేశాలు. సీరియల్స్ చదివే పాఠకుల్ని తక్కువ అంచనా వేసిన దర్శకుని అవగాహనాలోపమే, ఈ చౌకబారు సన్నివేశాల సృష్టికి కారణం!

పాత్రల స్వభావాన్ని సహజంగా సంభాషణలద్వారా చూపించగల్గడంలో

—కొరవ 12వ పేజీలో

**చిత్రసమీక్ష**

సి. నారాయణరావు

# రాజ్యమేలే రాజర్షులను కృష్ణ చేసిన అపహాస్యం

## నా పిలుపే ప్రభంజనం

రాజకీయాలు కథావస్తువుగా గలచిత్రాలు తెలుగులో చాలా అరుదు: 'మాభూమి', 'ఎర్రమల్లెలు' వంటివి అడపాదడపా వస్తున్నా అవి, వామపక్ష భావాల ప్రభావిత ఇతివృత్తాలు: వర్తమాన పరిపాలనను, పరిపాలకులను తెరకెక్కించే ప్రయత్నం ఎప్పుడో నాగభూషణం 'ప్రజానాయకుడి'ద్వారా చేశారు; ఇప్పుడు 'కృష్ణ' ఆ ప్రయత్నాన్ని మరింత సాహసోపేతంగా, స్పష్టంగా తెరకెక్కించారు.

'నాపిలుపే ప్రభంజనం' ఏ ఇజాలు, సిద్ధాంతాలు, విప్లవాలు ప్రబోధించడం లేదు; రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనల 'నిజాల'కు నిలువుటద్దం పట్టింది. కృష్ణ, ఎన్. టి. ఆర్. ల మధ్య రాజకీయ స్పర్ధలే లేకుంటే, చిత్రచరిత్రమనే కాక, ప్రేక్షకలోకాన్నికూడా కల్లోలభరితం చేసివుండేదీచిత్రం; అయితే వీరి మధ్య వైషమ్యాలు జగద్విదితం కావడంతో, దర్శకుడి చిత్తశుద్ధిపట్ల చూసేవారికి విశ్వాసంలేక కృష్ణ చేసిన సాహసోపేతమైన కృషి దర్శనమిచ్చింది.

ప్రజాకంటకులలో లేని త్రిలింగదేశానికి బాలాజీ, కోటేశ్వరరావు, అప్పుడు కె.డీ. సలహాదారావు తదితరుల సహకారంతో అధ్యక్షుడుగా ఎన్నికవుతాడు. కోదండరామయ్య. రాజకీయాలలో అనుభవజ్ఞుడైన అతని చిన్నల్లుడు రాంబాబు ముఖ్య సలహాదారుడు అవుతాడు. అప్పటినుండి పరోక్షంగా ఆయనే పరిపాలిస్తుంటాడు దేశాన్ని. ఆ దివికే డిప్యూటీ పోలీస్ జనరల్‌గా నియమించబడ్తాడు ప్రతాప్; నీతి, నిజాయితీ, దేశభక్తి కలిగిన అధికారిగా. ప్రజలను ఆకర్షించే ఉపన్యాసాలు, బూటకపు వాగ్దానాలుచేస్తూ, ధనసంపాదననే ప్రజాసేవగా భావించి ఎన్నో దురాగతాలు సాగిస్తుంటే కోదండరామయ్యను ఎదుర్కొని, ప్రజలకు బాహాటంగా నిలుస్తాడు ప్రతాప్. ప్రజాకంటక నాయకుల నిజస్వరూపాలు తెలుస్తాయి, న్యాయస్థానంచేతనే శిక్ష విధించేలా చేస్తాడు. అదే చిత్రకథ.

జరుగుతున్న చరిత్రకాబట్టి కథ అందరికి తెల్సిందే, చిత్ర ప్రారంభంలో చిత్రంలోని సన్నివేశాలు, పాత్రలు కల్పితం అని దర్శకుడు చెప్పినా వర్తమాన రాజకీయ చరిత్రకు ప్రతిరూపమని, ఏ పాత్ర ఎవరికి సంబంధించింది చెప్పకనే తెలుస్తుంది. చివరి సన్నివేశంతప్ప, ప్రతి సన్నివేశం సహజత్వంతో వుండడంవల్ల రాజకీయ పరిజ్ఞానం, ఆసక్తి కలిగినవారిని చాలబాగా ఆకట్టుకుంటుంది. జరుగుతున్న మహారాష్ట్ర చరిత్రలోని ఏ చిన్న విషయాన్ని వదలకుండా చిత్రీకరించిన దర్శ

—కొరవ 12వ పేజీలో




# • స్మృత్యంజలి •

మా వంశ దీపం మా ప్రత్యక్షదైవం మా అభ్యున్నతికి ఆలవాలం నిరంతరం

మమ్ము తన హృదయంలో దాచుకున్న అనురాగమూర్తి



జననం : 7-8-1907

అస్తమయం : 25-9-1982

# శ్రీ కూకటి కోదండరామరెడ్డిగారి

చతుర్థ వర్ధంతి 25-9-1986

భగవంతుని సన్నిధిలో ఆయన ఆత్మకు చిరశాంతి కల్గాలని ప్రార్థిస్తున్నాము.

కుటుంబ సభ్యులు